ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -129 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 21 ఆగస్టు 2025

## విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం
- శ్రీశైలం అడవిలో ఫారెస్ట్ అధికారులపై దాడి ఘటన
- ఘటనపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశం



2లో.

## సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

- ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్
- ప్రధాని మోదీ, అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రుల హాజరు
- సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్
- ఎలక్టోరల్ కాలేజీలో మెజారిటీతో రాధాకృష్ణన్ గెలుపు ఖాయం







# ఆవిష్కరణల కేంద్రంగా ఏపీ

### సీఎం చంద్రబాబు, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చేతుల మీదుగా టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

- కేవలం 24 గంటల్లో 1,67,321 స్టార్టప్‌ల రిజిస్ట్రేషన్‌తో సరికొత్త చరిత్ర
- అమరావతితో పాటు మరో నాలుగు నగరాల్లో ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమన్న సీఎం



అమరావతి,**ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) ప్రారంభోత్సవం రోజే అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 1,67,321 ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌లు రిజిస్టర్ కావడం ద్వారా ఈ అసాధారణ ఘనత సాధ్యమైంది. ఈ రికార్డును గుర్తిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారిక ధృవపత్రాన్ని అందజేశారు. ఈ అద్భుతమైన ఆరంభం, రాష్ట్రంలో స్టార్టప్‌ల పట్ల యువతలో ఉన్న ఆసక్తికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది.

మిగతాది 2లో...

## జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు

- 'ప్రధాని, సీఎంలు, మంంత్రుల తొలగింపు బిల్లు'పై క్లారిటీ ఇచ్చిన అమిత్ షా
- జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు
- లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యమని స్పష్టీకరణ
- 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు
- బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం



**ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)** జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

మిగతాది 2లో...



2లో.

## స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం
ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్

## నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి...

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో తీవ్ర విషాదం
- పాఠశాల సమీపంలోని నీటి కుంట లో పడి ఆరుగురు చిన్నారుల మృతి
- మృతులంతా ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు
- ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంట లో పడిపోయిన చిన్నారులు
- ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

2లో.





## హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర

- హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్,**ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)** రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని మిగతాది 2లో...



## పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

ఏపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు
సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్

2లో.

# ఆవిష్కరణలకేంద్రంగా ఏపీ

(మొదటి పేజి తరువాయి)

బుధవారం నాడు మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. "రతన్ టాటా గారి నిరాడంబరత, దేశానికి ఆయన చేసిన సేవ అందరికీ ఆదర్శం. ఆయన ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశంతో, 'గివ్ బ్యాక్ టు ది సొసైటీ' అనే ఆయన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఇన్నోవేషన్ హబ్‌కు శ్రీకారం చుట్టాం" అని చంద్రబాబు వివరించారు. ఈ హబ్ ద్వారా యువతలోని వినూత్న ఆలోచనలను గుర్తించి, వాటిని విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ.. ఇంటికో పారిశ్రామికవేత్తే లక్ష్యం**

ఈ ఇన్నోవేషన్ కేంద్రాలను కేవలం అమరావతికే పరిమితం చేయకుండా 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు సీఎం తెలిపారు. అమరావతి ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో అనుబంధ కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్య సాధనలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. సరైన ప్రభుత్వ విధానాలతో సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమవుతుందని, గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించిన తరహాలోనే ఇప్పుడు స్టార్టప్‌లకు ఊతమిస్తున్నామని అన్నారు.

**టెక్నాలజీతో అభివృద్ధి.. అమరావతిలో క్వాంటం వ్యాలీ**

టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న వాదనను తాను నమ్మనని, టెక్నాలజీ కొత్త అవకాశాలను సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ వంటి అనేక రంగాల్లో ఆవిష్కరణలకు అపారమైన అవకాశాలున్నాయని యువతకు సూచించారు. "అమరావతి నగరాన్ని క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తేబోతున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రాన్ని సిద్ధం చేస్తున్నాం" అని తెలిపారు. ఒకవైపు సంపద సృష్టిస్తూ, మరోవైపు 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై పోరాటం) ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని, 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ'గా ఏపీని మారుస్తామని పునరుద్ఘాటించారు.

టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో అతి తక్కువ సమయంలోనే ఇన్నోవేషన్ హబ్‌కు రూపమిచ్చారని ప్రశంసించారు. స్టార్టప్‌లకు ఇదొక అద్భుతమైన అవకాశమని, ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు అనేక రంగాల్లో వినూత్న పరిష్కారాలు కనుగొనేందుకు ఈ కేంద్రం వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టార్టప్ కంపెనీల స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించి, వారి ఉత్పత్తులను పరిశీలించారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర !

(మొదటి పేజి తరువాయి)

వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ-పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కల నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె-బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

## అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం

**అమరావతి,ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)**

ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు."శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది.'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

## ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం

## ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్

**అమరావతి,ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్వీఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రిక్రల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రిక్రల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

## ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు

## సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్

**అమరావతి,ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్):** నూతన క్రిమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళకు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -ట్రైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటంరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ -క్రై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీ కరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రోవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్‌స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్షియంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్ళశాఖ డిజి అంజనీ కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి,జైళ్ళశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు

(మొదటి పేజి తరువాయి)

బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా

**1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు**

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

**2. 30 రోజుల గడువు**

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

**3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం**

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

# సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఐక్యతను, బలాన్ని ప్రదర్శించేలా సాగింది.రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలు ఆయన వెంట ఉన్నారు. కూటమిలోని కీలక నేతలంతా హాజరుకావడంతో ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది.

సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యాబలం దృష్ట్యా ఆయన ఎన్నిక ఏకపక్షంగానే జరగనుందని అంచనా వేస్తున్నారు.

# నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి...

## కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో తీవ్ర విషాదం

**కర్నూలు,ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆడుకోవడానికి వెళ్లిన ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే, చిగిలి గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఆడుకునేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ నీటి కుంట వద్దకు చేరుకున్న చిన్నారులు, అదుపుతప్పి ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఆరుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు**

ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు చిన్నారులు ఒకేసారి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. "ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబాలకు తీరని లోటు. వారికి కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన అత్యంత బాధాకరం" అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముఖ్యమంత్రి, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు కు మంత్రి పదవి ఇవ్వాలి

### : దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట్ట ధనంజయరావు



**చిత్తూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్ )**
చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావుకి కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట్ట ధనుంజయరావు కోరారు. ప్రస్తుతం చిత్తూర్ లోక్షబా సభ్యులు (ఎం.పీ) దగ్గుమళ్ళ ప్రసాదరావు జాతీయ రైల్వే కమిటీలో సభ్యులుగా ఉన్నారని, అతన్ని కృషి ఫలితంగానీ చిత్తూరు పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు వేగవంతంగా జరుగుతుందన్నారు, అదేవిధంగా రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనులు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా చిత్తూరు పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారులు నిర్మాణంలో కీలక పాత్ర పోషించి వేగవంతంగా పనులు జరిగేలా కేంద్ర మంత్రులను కలిసి చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యతీస్తూ ముందుకు సాగుతున్న ఎంపీ వారికి కేంద్ర మంత్రి పదవి ఇస్తే ఆ పదవికి వన్నె తెచ్చేలా దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలో అభివృద్ధికి దిశగా పనిచేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎం.పీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు మంత్రి పదవి ఇచ్చి ప్రజా సేవలో ఆయన్ని అభినంధించే విధంగా ప్రోత్సాహించాలని కొమ్మిత దనంజయరావు ఆకాంక్షించారు.

### గల్ఫ్ కార్మికుల గీతాలాపనలో విజేతగా నిలిచిన

## రంజిత్ కుమార్ యాదవ్ కు సన్మానం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** దుబాయిలో మా గల్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గల్ఫ్ కార్మికుల గీతాలాపనలో మొదటి విజేతగా నిలిచి, ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామ వాసి గాయకుడు బినవేణి రంజిత్ కుమార్ యాదవ్ ను బుధవారం శ్రీ కృష్ణ యాదవ యూత్ సభ్యులు అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. బినవేణి రంజిత్ కుమార్ యాదవ్ బిఆర్ కే ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా కూడ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు భీనేని రాజు దేవా యాదవ్, ఉపాధ్యక్షులు ఆది, రాము కుర్మ, క్యాషియర్ బినవేని రమేష్ యాదవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగల్ విండ్ పద్ధతిలో వినాయక మండపాలకు అనుమతి

### : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)**
తుడా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వాళ్ళు మహోత్సవ కమిటీని సంప్రదించి అనుమతులు పొందాలని ఆయన కోరారు. ఈ నెల 27వ తేది జరిగే వినాయక చవితిని సాంప్రదాయబద్దంగా చేసుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన చెబుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో చేసిన వినియాక విగ్రహాల స్థానంలో మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 31 వ తేది నిమజ్జనం చేయాలని నిర్ణయించినందున ప్రజలంతా ఆ రోజు కేటాయించిన సమయం ప్రకారం మండపాల నుంచి విగ్రహాలను వినాయక సాగర్ కు తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారయంత్రాంగం చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కార్పోరేషన్ కమీషనర్ మౌర్య తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఈ కాల్ సెంటర్ కు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఉచితంగా ఇస్తామని ఆమె తెలిపారు. గత ఏడాది ఐదు వందల అప్లికేషన్లు వచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విగ్రహ మండపాల ఏర్పాటు చేసుకోవడంతో పాటు నిమజ్జనానికి సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ హితమైన విగ్రహాలను ప్రజులు పూజించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక మహోత్సవ కమిటీ కన్వినర్ సామంచి శ్రీనివాస్, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, కార్పోరేటర్ అన్నా అనిత, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, గుండాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాలవాగు గ్రామస్థుల నెరవేరిన కళ



**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 20:-**
సిరికొండ మండల లోని కుంటాగూడ గ్రామపంచాయతీ కి అనుబంధ గ్రామం పాలవాగు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల గుర్తింపు వచ్చింది అని కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.త్వరలో లో అంగన్వాడీ సెంటర్ కూడా రాబోతుంది. గత వారం కింద జిల్లా కలెక్టర్ గారి ని కలిసి సార్ మ ఊరు లో చిన్న పిల్లలు ఉన్నారు కాని చదువు పిస్తా మంటే బడి లేదు సార్ లేదు గతం ఎన్నో సార్లు పాలవాగు గురించి ఎన్నో సార్లు వివిధ దిన పత్రిక లల్లో బడి గోస వచ్చింది కాని గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు మేమున్నాం అని సిరికొండ యువజన సంఘము (యువసేన) స్వంతంగా రేకుల షెడ్డు వేసి ఒక వాలంటీర్ ఏర్పాటు చేసింది వారికి ధన్యవాదములు, మరియు ఇచ్చోడా %ూ×% సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గారు శ్రీ శంకర్ నాయక్ సార్ గారు కొన్ని రోజులు బడికి తోడ్పాటు అందిచడం జరిగింది కాని ప్రభుత్వం తరపున ఏమి స్పందన లేక పోవడం వలన గ్రామస్తులు మరియు సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ–రఘురామ్, మరియు రిమ్మ మాజి సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో సిరికొండ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్ మరియు కుంటాగూడ గ్రామ పంచాయతీ ప్రజలు జిల్లా కలెక్టర్ సార్ మాకు పిల్లలు ఉన్నారు కాని బడికి గుర్తింపు లేదు కావున మ ఆదివాసీ గూడాల పై శ్రద్ధ చూపి మాకు పాఠశాల మంజూరు చేయాలనీ అంగన్వాడీ సెంటర్ నెలకొల్పలని మొమోరాండం సమర్పించినము అప్పుడే గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా సబ్ గారు పెద్ద మనుసుతో మీకు తొందరగా మీకు మీ గ్రామానికి ప్రభుత్వ పరంగా గుర్తింపు కోడ్ తెప్పించి మీకు పాఠశాల వచ్చేటట్టు హామీ ఇచ్చినా 15 రోజుల లో మాకు ఈరోజు ఆనందకర విషయం అధికారులు ద్వారా చేరావేసినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు మ మండలం తరపున.

# రోడ్లు అధ్వానంగా మారాయి.

### అధికారులు ఒక్కసారి తొంగి చూడండి -విద్యుత్ సరఫరా, త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలి

### డిప్యూటీ ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు పట్టించుకోని అధికారులు







**పాణ్యం,ప్రతినిధి, ఆగస్టు20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్).**
మండల పరిధిలోని తోగర్చెడు గ్రామం లోని దళిత కాలనీలో రోడ్డు దెబ్బతిని అధ్వానంగా చిన్ని పాటి వర్షానికే నీరు రోడ్డుపై చేరి ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది దీంతో నీరు వెళ్లేందుకు మార్గం లేక రోడ్డుపై నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లు తున్నట్లు కాలనీవాసులు చెబుతున్నారు. అధి కారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకో వాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

రోజు కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయంగా మారినట్లు తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనదా రులు, ఆటోలు బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు కాలనీవాసులు వాపోయారు. కాలనీ చుట్టు బురద, నీళ్లు ఉన్నందున పాములు సంచ రిస్తున్నాయని కాలనీ వాసులు పేర్కొంటు న్నారు. అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు వేయాలని ప్రజలు వాపోతున్నారు

### తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు

### ఇస్మాయిల్ గ్రామనివాసి



న్యూ కాలనీలో దారుణమైన రోడ్లతో వర్షాకాలం బురద గుంటల గుండా విద్యార్థులు రైతులు ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మురికినీటిని ఇండ్ల మధ్యనే ఏర్పాటు చేయడంతో వర్షాకాలం దోమలు ప్రబలి కాలనీ ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు దశాబ్ద కాలంగా ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్లు కాలువలు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని న్యూ కాలనీవాసులు కోరుతున్నారు

## అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రధాన్యత ఇస్తోందని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అనిల్ నేను సురేంద్రబాబు తెలియజేశారు. అందులో భాగంగానే శితిలావస్థలో ఉన్న భవనాలను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన భవనాలను పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల చదువులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఉపాధ్యాయులకు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. బుధవారం బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో మారెమ్మ జాతరకు వెళ్లి తిరిగి వస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో గ్రామస్థులు ఉపాధ్యాయులు పాఠశాల భవనాలు శితిలావస్థలో ఉన్నాయని తెలిపారు. గ్రామ సమీపంలోని కొత్త భవనాలు అసంపూర్తిగా నిర్మించి వదిలేసారన్నారు. అనంతరం ఆయన పాఠశాలకు వెళ్లి భవనాలను పరిశీలించి తప్పకుండా విద్యాశాఖ అధికారులతో చర్చించి త్వరలోనే వదిలేసిన భవనాలను నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు.

## ఈనెల 23న మదనపల్లి లో జరిగే బౌద్ధ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరండి

### బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు




**పీలేరు రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 20**
మదనపల్లి బుద్ధుని కొండలో జరిగే బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు సమాజ హితం కోరే కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. పాలకుంట శ్రీనివాసులు నేడు పీలేరులో బాస్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మదనపల్లి బుద్ధుని కొండలో దక్షిణాది రాష్ట్రాల బహుజన నాయకులు మరియు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో బౌద్ధ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి నూతన బుద్ధుని విగ్రహాన్ని పునప్రతిష్టిస్తారని ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ తో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి బహుజన నాయకులు మరియు బౌద్ధ బిక్షువులు హాజరవుతున్నారని కావున బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, కుల సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యల హాజరై జయప్రదం చేయవలసిందిగా పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి గురవయ్య,గుండ్లూరి రవీంద్ర, వంగిమళ్ళ గురునాథ,సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్ స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి

### - సిపిఐ రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల




**ఓర్వకల్లు ప్రతినిధి,,ఆగస్టు 20,,(రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం కర్నూలు జిల్లా ఓర్వకల్లును పారిశ్రామిక అభివృద్ధి గా కేంద్రంగా నిధులు కేటాయించడం అభినంద నియమని, అయితే స్థానిక యువతకు ఉద్యోగాలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్కీ లెనిన్ బాబు డిమాండ్ చేశారు, బుధవారం నాడు స్థానిక బుగ్గ రామేశ్వరం డిగ్రీ కాలేజీ నందు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్లు జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, ఓర్వకల్లు మండలం సిపిఐ కార్యదర్శి ఏ రమేష్ కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్కీ లెనిన్ బాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఓర్వకల్లు మండలంలో అనేక ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమలు వచ్చినప్పటికీ స్థానిక యువతకు ఉపాధి లేక నిరాశ మిగిలిందని ఆరోపించారు, గ్రీన్ కో సోలార్, విమానాశ్రయం, జయ రాజ్ స్టీల్ ప్లాంట్, ఏపీఐఐసీ వివిధ సంస్థలు నా నిర్వహిస్తున్న ఎందుకు యువతకు ఉపాధి కల్పించడం లేదని ప్రశ్నించారు, ఆగస్టు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు సభ అధ్యక్షులు కే రామకృష్ణ, ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా జాతీయ కార్యదర్శి కే నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునం నేను సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరావు, జెవి సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు, హంద్రీనీవా కాలువ మన జిల్లాలో ఉన్నప్పటికీ సాగునీటికి నీరు అందడం లేదని, కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి అన్ని చెరువులు నీరు నింపడంతోపాటు పిల్ల కాలవల ద్వారా సాగునీటికి నీరు అందించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రం సమగ్ర అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, నూతన పరిశ్రమలు వెనుక ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు, కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడం జిల్లా ప్రజలు మోసం చేయడమనే రాష్ట్ర మహాసభల అనంతరం కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు పరిశ్రమల స్థాపక కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సంజీవరాజు, రమేష్, ఏఐవైఎఫ్ బాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల మేరు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణ మేరు సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏర్పాటైంది. నూతన అధ్యక్షులుగా గట్ల నరేష్, ఉపాధ్యక్షులుగా పోల్కం రాజు, ప్రధాన కార్యదర్శిగా గట్ల శ్రీనాథ్, కోశాధికారిగా సంగ మహేష్, సహాయ కార్యదర్శిగా సంగ హరీష్ లు ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు, తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## రాష్ట్ర కార్యదర్శి (కేకేసి) యం.యం.డి.ఇమామ్



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 20,(రిపబ్లిక్ న్యూస్):** డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం భారతరత్న, మాజీ దేశ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.జోహార్ రాజీవ్ గాంధీ జోహార్, జోహార్, రాజీవ్ గాంధీ ఆశయాలు కొనసాగిద్దాం కొనసాగిద్దాం, అమర్ రహే రాజీవ్ గాంధీ అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి (కేకేసి) యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ... నవ భారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తి ప్రదాత మన రాజీవ్ గాంధీ అన్నారు. అనంతవరం ఆయన సమాచార విప్లవానికి పితామహుడనీ టెలి కమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి ముందుకు తీసుకెళ్లిన దార్శనికుడన్నారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి, ఆ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి, సాంకేతిక విద్యను అందుబాటులో తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి అనిర్వచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజీ బషీర్ అహ్మద్, కృష్ణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఓబులేసు, పోలక్క, కవిత తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి







**ఓర్వకల్లు ప్రతినిధి,, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దళితుల భూములను పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణ, మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం మన్నూరు గ్రామంలోని 12 92 సర్వే నంబర్లు 70 సంవత్సరాలుగా దళితులు భూములు సాగు చేసుకుంటూ జీవన పొందుతున్నారని ఆ భూములకు 2008వ సంవత్సరంలో ప్రభుత్వం వారు వారిని పేదలుగా గుర్తించి పొట్టాపాస్ పుస్తకాలు మంజూరు చేసిందని అలాంటి భూములో వేసిన కంది పంటను ట్రాక్టర్లతో జెసిబి లతో నాశనం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ భూములను అ గట్టు లక్ష్మీదేవికి 1, 63 సెంట్లు ఆ గట్టు శంకరమ్మ 1,43 సెంట్లు బొల్లవరం బాలమ్మ 3,30 సెంట్లు వాళ్లపెద్దల నుండి వచ్చిన భూమిని ఎన్నో కష్టాలు అనుభవించి ముళ్ళపదలు తొలగించి చదును చేసుకుని భూమిని సాగులోకి తెచ్చి జీవనం పొందుతున్నారని అన్నారు, అలాంటి భూములను ఇష్టారాజ్యంగా బయటి వ్యక్తులను తోలుకొని వచ్చి రైతులను భయభ్రాంతులకు గురిచేసి బెదిరించి పంటలు నాశనం చేయడం తగదని విమర్శించారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు పోలీసులు అధికారులు స్పందించి తక్షణమే దళిత రైతుల భూముల పంటలను నాశనం చేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ భూములను సర్వే చేసి రైతుల పేర్లతో ఆన్లైన్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బషీర్, రామచంద్రుడు, వంశీ, గిరిబాబు బాధితులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## రాజీవ్ గాంధీ జీవితం ఆదర్శనీయం -కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్



**రాయికల్ పట్టణం. ఆగస్టు 20.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాజవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు కేకు కట్ చేసి తినిపించుకున్నారు రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేంధర్ గౌడ్ మాట్లాడుతు రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న న్యూఢిల్లీలో జన్మించారని , ఢిల్లీలోని డోన్ బాస్కో స్కూల్ లో చదువుకుని ఉన్నత చదువులకు అతను లండన్ లోని ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకున్నారు 1968లో, సోనియా గాంధీని వివాహం చేసుకున్నాడు, వారికి ఇద్దరు పిల్లలు, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా జన్మించారుఆయనకు రాజకీయాలపై ఆసక్తి లేదు. అతను విమాన పైలట్‌గా పనిచేసేవారు. కానీ 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో అకాల మరణం తర్వాత, రాజీవ్ గాంధీ తన తల్లి శ్రీమతి ఇందిరా గాంధీకి మద్ధతుగా 1981లో రాజకీయాల్లోకి ప్రవేశించాడు. పిదప, 1983లో, అతను ఉత్తరప్రదేశ్ నుండి అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. 1984 అక్టోబరు 31న ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆమె అంగరక్షకులచే హత్యకు గురయ్యారు. అప్పుడు 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. తదుపరి జనరల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి ప్రధానమంత్రిగా కొనసాగాడు. 1985లో ముంబైలో జరిగిన ఏఐసీసీ సర్వసభ్య సమావేశంలో రాజీవ్ గాంధీ సందేశ్ యాత్రను ప్రకటించాడు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ దీనిని దేశవ్యాప్తంగా నడిపింది. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలు (%ూజజ%), పార్టీ నాయకులు కలిసి ముంబై, కాశ్మీర్, కన్యాకుమారి, ఈశాన్య ప్రాంతాల నుండి నాలుగు పర్యటనలు చేశారు. మూడు నెలలకు పైగా సాగిన ఈ యాత్ర ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ముగిసింది.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అయన తెలిపారు

ఈ కార్యక్రమంలో కొయ్యడి మహిపాల్ రెడ్డి బాపురావు నర్సయ్య తలారి రాజేష్ మండ రామేష్ వాసం దిలీప్ ,తాటిపాముల రవి ,రాజు రావు కొత్తపల్లి గోపాల్ రవిగౌడ్ సుదవేని మురళి హనుమాన్ టెంపుల్ చైర్మన్ దాసరి రవిందర్ ,బొమ్మకంటి నవీన్, ఎనుగంటి రవి బత్తిని చిన్నభూమయ్య ,మినుగు అంజయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షాకీర్ జిల్లా అధ్యక్షులు రాకేష్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు జక్కుల సాగర్,సంతోష్, బాపురావు రాజీవ్ ,రాజేష్ ,బొద్దుల శివ ,సాయి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేరడిగొండ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే. గజేందర్



**నేరడిగొండ 20 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ గారి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్,మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీష్ నాయక్, బోలశెట్టి రాములు,పాల శంకర్,గంధం నవీన్, కపిల్ జాదవ్,భీమ్ రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి ఆడే. గజేందర్.



**నేరడిగొండ 20 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి మోర్చా యువ నాయకులు శ్రీనివాస్ ను ఆడే.గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేడని, ఎన్నికల్లో తప్ప వారు ఎప్పుడూ కనిపించరని బీజేపీతో ఇలాంటి అభివృద్ధి కావడం లేదని,అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతి కార్యకర్తల కంటికి రెప్పల కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్న ఆడే గజేందర్ తీరు మరియు వారు యువకులకు ప్రోత్సహిస్తున్న తీరు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆడే.గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, రాజేశ్వర్, మౌలానా, అజీమ్, రాంరెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం. పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైల్వే ట్రాక్ నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించాలని వినతి

## వినతి పత్రం అందజేసిన ఎంపీ అంబికా



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర రైల్వే జలశక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న ని న్యూ ఢిల్లీలో బుధవారం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ రెండు ప్రధాన అంశాలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

**రైతుల భూములపై ప్రతిపాదిత రైల్వే ట్రాక్ సమస్య**

అనంతపురం జిల్లా గుంతకల్లు మండలంలోని దొనుముక్కల, తిమ్మాపురం, కోనకొండల, జి.కొట్టల గ్రామాల రైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయారన్నారు. ఇప్పుడు ప్రతిపాదిత రైల్వే ట్రాక్ వారి పంట పొలాల మీదుగా వెళ్ళితే జీవనోపాధి దెబ్బతింటుందని ఎంపీ వివరించారు.రైల్వే ట్రాక్ మార్గాన్ని పునరాలోచించి, రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. నర్సాపురం %–% ధర్మవరం ఎక్స్‌ప్రెస్ (17247/17248) రైలు పొడిగింపు ప్రస్తుతానికి ఈ రైలు ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుందని, గుంతకల్లు వరకు పొడిగిస్తే అనంతపురం, గుంతకల్లు ప్రజలకు సులభ కనెక్టివిటీ కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ పొడిగింపు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు లాభపడటమే కాకుండా, ప్రాంతీయ వాణిజ్యం, పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.

ధర్మవరం %–% గుంతకల్లు మధ్య ఇప్పటికే డబుల్ లైన్ ఎలక్ట్రిఫైడ్ ట్రాక్ ఉండటంతో సాంకేతికంగా కూడా ఇది సాధ్యమేనని తెలియజేశారు.అలాగే హైదరాబాద్ (కాచిగూడ) నుండి బెంగళూరు (యశ్వంతపూర్) వెళ్లే 20703/20704 వందే భరత్ రైలుకి హిందూపురం రైల్వే స్టేషన్ నందు హాల్టు కల్పించినందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నకి పార్లమెంట్ సభ్యులు అంబికా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి ఎంపీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత కె.సి హరి, సర్పంచ్ శ్రీరాములు, ఓబులేసు పాల్గొన్నారు.

# సంస్కరణల సృష్టికర్త మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో టెలికమ్యూనికేషన్స్, ఐటి రంగం, అలీన విధానం, 18 ఏళ్లకే ఓటు హక్కు, గ్రామాలకు టెలిఫోన్ విస్తరణ, ఎడ్యుకేషన్ పాలసీ, పొరుగు దేశాల పట్ల మైత్రి తదితర అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. అయినప్పటికీ కొంత మంది ఎల్ టిటిఇ ఉగ్రవాదులు ఆయనపై పగబట్టి 1992 మే 21,న పెరుంబుదూర్ లో ఆయన్ను హత్య చేశారని, రాజీవ్ గాంధీ హత్యను యావత్తు దేశం మొత్తం ఖండిస్తూ, ఆ రోజును జాతీయ ఉగ్రవాద నిర్మూలన దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,పట్టణ కార్యదర్శి మేకల నరసయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, ముక్కెర లింబాద్రి, ముల్క ప్రసాద్, డాక్టర్ రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగుల అందరికీ పింఛన్ ఇవ్వాలి.

## అంగవైకల్యం 50% ఉన్నవారికి పింఛన్లు ఇవ్వాలి.

## పింఛన్లు రద్దు చేసిన వికలాంగుల అందరికీ పునర్ధరించాలి. - సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళిడిమాండ్.






**రేణిగుంట ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** వికలాంగుల పెన్షన్ రద్దు చేసిన వారందరికీ పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 11 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ఆధ్వర్యంలో రేణిగుంట అంబేద్కర్ విగ్రహం నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని పునరుద్ధరణ పేరుతో వికలాంగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ హాస్పిటల్ లో సదరం సర్టిఫికెట్ లో పర్సంటేజ్ తగ్గిస్తూ, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికి పింఛన్లు నిలిపివేస్తున్నారని వాపోయారు. వికలాంగుల ప్రతిరోజు వందలాదిమంది సచివాలయాలు, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. తిరుపతి నగరంలోని వందలాదిమంది వికలాంగులకు పింఛన్లు రద్దు చేశారని, వికలాంగులకు అన్ని అర్హతలు ఉన్న సచివాలయంలో అప్లై చేస్తుంటే అనర్హులుగా గుర్తిస్తున్నారని అన్నారు. పింఛన్లు రద్దు చేసిన వికలాంగులు ఇంటికెళ్లి సచివాలయ సిబ్బంది విచారణ జరిపి వారు అర్హుల కాదా నిజ నిర్ధారణ చేసి వారికందరికీ పింఛన్లు ఇవ్వాలని కోరారు. కొంతమంది వికలాంగులకు పర్సంటేజ్ తక్కువ ఉందని, కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని అనేక నిబంధనలతో వికలాంగులను హింసిస్తూ పింఛన్లు కట్ చేస్తున్నారని అన్నారు. తక్షణమే అర్హులైన వికలాంగులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులు ఫ్రీ అని రాష్ట్రంలో ఎక్కడైనా ఎక్కొచ్చు దిగొచ్చు అని ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో నిర్వహించారని ఇప్పుడు మహిళలు బస్సు ఎక్కితే ఈ బస్సు ఫ్రీ కాదు వేరే బస్సు ఎక్కండి మహిళలని తీవ్రమైనటువంటి ఇబ్బందులు గురి చేస్తూ ఉన్నారు ఫ్రీ అన్న తర్వాత ఆర్టీసీ బస్సు ఏ బస్సు ఎక్కిన ఫ్రీగా మహిళలకు వర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్ ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి కార్తీక్ మురళి భాష సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు కొంతం రాజంను శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతం రాజం ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మునుముందు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, మాజీ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి రిజ్వన్ పాషా, శ్రీరాముల అమరేందర్, నాయకులు, ఎడ్ల రమేష్, ముల్క ప్రసాద్, సురేష్ గౌడ్, పోతుగంటి శంకర్, చిట్యాల లక్ష్మీనారాయణ, ముక్కెర లింబాద్రి, ఎత్తి రాజం నరసయ్య, ముంజ రాజం, రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకు పోయిన రోడ్డు, ఇబ్బంది పడుతున్న రైతన్నలు .



**పొన్న 20 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు కొట్టుకుపోవడంతో, రైతన్నల కష్టాలు చెప్పలేనంతగా ఉన్నాయి. పొన్న గ్రామం నుండి సుంకిడి గ్రామానికి వెళ్లే దారిలో దాదాపు 50 నుండి 70 మంది వరకు రైతుల యొక్క పంట పొలాలు ఉన్నాయి. రైతులు ఎంతో ఆశతో వేసుకున్న పంటకు అడుగు మందులు మరియు పురుగుల మందులు పంటకు వేయాలన్న వెళ్లడానికి రోడ్డు మార్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వమే తక్షణంగా స్పందించి పొన్నా నుండి సుంకిడికి వెళ్లే రోడ్డుకు ఒక బ్రిడ్జిని మరియు గ్రావెల్ రోడ్డును మంజూరు చేస్తే బాగుంటుందని రైతన్నలు కోరుకుంటున్నారు . గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన మాకు రోడ్డు సౌకర్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా మాకు పొలాలకు వెళ్లడానికి మాకు రోడ్డు సౌకర్యం కల్పించగలరని కోరుతున్నామని గ్రామస్తులు మరియు రైతులు రైతన్నలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంలో సిందే.బాలాజీ, దెగావే. గోవింద్, సిందే. శంకర్, గిత్తే. విష్ణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి తాండూరు కు పుష్ పుల్ రైలు నడపండి

### తాండూరు మార్వాడి యువ మంచ్ -రైల్వే డిఆర్ఎమ్ కు విజ్ఞప్తి



**తాండూరు ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు ప్రాంతం నుంచి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం గతంలో మాదిరిగా పుష్ పుల్ రైలు ను నడపాలని తాండూరు మార్వాడి యువ మంచ్ సభ్యులు సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ డా.గోపాల క్రిష్ణన్ కు విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ కింద జరుగుతున్న పనులను సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ డా.ఆర్.గోపాల క్రిష్ణన్ రైల్వే అధికారులతో కలిసి బుధవారం తాండూరు రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ మేరకు తాండూరు మార్వాడి యువ మంచ్ సభ్యులు తాండూర్ రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై, ప్రయాణికుల సౌలభ్యం కోసం చేయవలసిన పనులపై లిఖితపూర్వకంగా డి ఆర్ ఎం కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మార్వాడి యువ మంచ్ సభ్యులు అనిల్ కుమార్ సరడా, సచిన్ కుమార్ రాఠీ, అరుణ్ కుమార్ మరియు జాతీయ మంచ్ సభ్యులు మన్మోహన్ సారాడా మాట్లాడుతూ.. తాండూర్ నుంచి హైదరాబాద్ కు రోజుకు వేలాది మంది ఉద్యోగస్తులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రయాణం చేస్తుంటుంటారని వారి సౌలభ్యం కొరకు ఉదయం , సాయంత్రం వేళలో గతంలో మాదిరిగా పుష్ పుల్ రైలు ను నడపాలని విజ్ఞప్తి చేసినట్లుగా తెలిపారు. దీనివలన రైల్వేకు ఆదాయం తో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అలాగే హుబ్లీ ,బీజాపూర్ ఎక్స్ప్రెస్ లో రిజర్వేషన్ బోగీల సంఖ్యను పెంచాలని, యశ్వంతపూర్, గోరఖ్పూర్ , భువనేశ్వర్ పూన కు వెళ్లే రైలు ను తాండూర్ స్టేషన్ లో ఆపాలని కోరినట్లుగా తెలిపారు. దీనికి డిఆర్ఎం డా.గోపాల క్రిష్ణన్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడి మంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డిటిసిలో వసతులు పరిశీలన

### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ.పి.ఎస్





**అనంతపురం క్రైమ్, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ అధికారులకుసూచించారు. అనంతరం ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించి శిక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్, ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ వహించి పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ తోపాటు డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

### గణపతి నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా

## ఆన్ లైన్ లో అన్ని వివరాలు సమర్పించాలి

**విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి**

**డిజె లకు అస్సలు అనుమతి లేదు**

**రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు వాడొద్దు**

**మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి**

**బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలీ**




**బషీరాబాద్ ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాలను, మండపాలను ఏర్పాటుచేసే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలి వెల్లడించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్లో ఎస్ఐ. నుమన్ అలీ విలేకరులతో మాట్లాడుతూ... వినాయక మండపాల వద్ద వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఆటంకం కలిగించరాదని పేర్కొన్నారు. భక్తుల గైడ్ కోసం వాలంటీర్స్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యంగా ట్రాఫిక్ %ఛ% క్యూలైన్ మేనేజ్ మెంట్ కోసం మండపాల దగ్గర తగిన శ్రద్ధ పాటించాలని పేర్కొన్నారు. పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా) మరియు కమిటీ (ప్రెసిడెంట్/వైస్ప్రెసిడెంట్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం, గ్రామపంచాయతీ పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాలి. పోలీస్ స్టేషన్లో ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనపడేలా ప్రదర్శించాలి.మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా https://policeportal.tspolice.gov.in/index.htm పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రతాప్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షులు, కార్మిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్కెట్ కమిటీని రైతుజన బాంధవిగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. అన్నదాత సుఖీభవ అర్హులైన వారందరికీ మొదటి విడతగా రూ.7 వేలు జమ చేశామని అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ తెలిపారు.రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎల్లవేళలా పనిచేస్తారని వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గుత్తిలో జరిగిన గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రతాప్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలుగు దేశం పార్టీ యువతకు పెద్ద పీట వేస్తున్నందుకు ఉదాహరణ ప్రతాప్ గారికి గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతాప్ రైతుల సంక్షేమం కోసం బాగా పనిచేయాలని, రైతు పండించిన ఉత్పత్తులకు మంచి ధర వచ్చి ఆదాయం వచ్చేలా కృషి చేయాలని ఆయన సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేసే రూ.5 వేల రూపాయలు అలాగే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ .2 వేల రూపాయలను కలిపి మొత్తం రూ.7 వేల రూపాయలను లబ్ధిదారులైన రైతులకు ఆగస్టు మొదటి వారంలో రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగిలిన మొత్తం కూడా చెప్పిన విధంగా జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ప్రతాప్ ను పలువురు పూలమాలలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, హనుమంత్ చౌదరి, గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు ఈశ్వర్, జనసేన సమన్వయ కార్యకర్త వాసగిరి మణికంఠ, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి

**నేర నియంత్రనే లక్ష్యంగా అందరూ పని చేయాలి**

**కేసులనమోదు,దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికతను ఈ సాక్ష్య అప్లికేషన్ ను ఉపయోగించాలి**

**మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**






**నంద్యాల క్రైం, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయం నందు బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే లక్ష్యంగా పని చేయాలని, రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లాలోని నంద్యాల ,ఆళ్లగడ్డ ,ఆత్మకూరు, డోన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో మాట్లాడుతూ వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను సీసీటీఎన్ఎస్ ఆధారంగా జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. కేసుల నమోదు దర్యాప్తులలో తప్పనిసరిగా ఈ సాక్ష అప్లికేషన్ ను ఉపయోగించి సాక్షదాయాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నేర పరిశోధన, న్యాయ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ రికార్డులు, ఆన్లైన్ డేటా వంటివి సాక్ష్యాలుగా ఉంటూ నేరస్తులకు శిక్ష పడుటలో న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకం, వేగవంతంగా మార్చడానికి ఉపయోగపడుతుంది. సీసీటీఎన్ఎస్ ఆధారంగా కేసుల పెండింగ్ కు గల కారణాలను, కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు చేశారు. రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణేష్ ఉత్సవాలలో డీజీలు వాడ రాదని సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైతే పాత నేరస్తులను బైండోవర్ చేయాలి. వినాయక ఉత్సవ కమిటీ వారితో, పీస్ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి వినాయక విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. మీ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల గురించిన పూర్తి సమాచారం స్టేషన్ అధికారి వద్ద ఉంచుకోవాలి. ముఖ్యమైన సమస్య ఆత్మకమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు కానిస్టేబుల్ను ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యూఐ కేసులు, పిటి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్, ఫోక్సో, మిస్సింగ్ కేసులు ,ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని,ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో,రోడ్డు మలుపులలో రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న ముళ్లపదలను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, డీఎస్పీలు ప్రమోద్ కుమార్, రామాంజి నాయక్, శ్రీనివాస్ జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన కమిషనర్

### అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా లోని రామగుండం కమిషనర్ రేట్ లో నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలు తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్యైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు

ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, %=ఖీరూ% సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# వీఆర్వో కుమారస్వామి పై చర్యలు తీసుకోండి

## తాహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన దళిత సంఘాల నాయకులు

**అనంతపురం రెవెన్యూ, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** బుక్కరాయసముద్రం మండలంలోని జంతలూరు గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 276లో ప్రభుత్వ భూమిని 170 ఎస్సీ కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కేటాయించిన భూమిని అక్రమంగా దౌర్జన్యంగా వీఆర్వో కుమారస్వామితన భార్య పేరు పై ఐదు ఎకరాల భూమిని కంప్యూటర్ అడంగల్ 1బి లో నమోదు చేశారని మండిపడ్డారు. జంతలూర్ గ్రామానికి వీఆర్వోగా పనిచేసిన సందర్భంలో 170 ఎస్సీ కుటుంబాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసుకుని జంతలూరు గ్రామ ఎస్సీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దళిత సంఘాల నాయకులు బుధవారం మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి కి ఫిర్యాదు చేశారు. అవినీతి వీఆర్వో ను కాపాడుతున్న రెవెన్యూ అధికారులు ఎవరు అనే విషయం రెవిన్యూ ఉన్నతస్థాయి అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఈ వీఆర్వో అసైన్మెంట్ చట్టం 1977 చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి అసైన్మెంట్ భూమి రాదు అని చట్టం ఉన్నప్పటికీ ఆ చట్టాన్ని కూడా తుంగలో తొక్కి ఆయన భార్య పేరుతో ఆన్ లైన్ లో నమోదు చేసుకుని అవినీతికి పాల్పడ్డాడు. రెవిన్యూ అధికారులు ఆ అవినీతి అధికారి పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అవినీతి అధికారిని కాపాడడానికి రెవెన్యూ అధికారులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంటే ఈ వీఆర్వో చేసిన అవినీతిలో పై స్థాయి అధికారులకు కూడా వాటా అందించారేమోనని అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. నన్ను ఎవరూ ఏమీ చేసుకోలేరని విఆర్వో కుమారు స్వామి ధీమాగా ఉన్నాడు. అంటే రెవెన్యూ శాఖలో ఆయన వెనక ఎవరున్నారనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఆయన చేసిన అవినీతి అక్రమాలను వెలుగులోకి వచ్చినప్పటికీ ఇంతవరకు వీఆర్ ఓ కుమారి స్వామిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అవినీతి విఆర్ఓ పై రెవిన్యూ సబ్ డివిజనల్ అధికారులు జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి స్పందించి కుమారి స్వామి భార్య పేరుతో ఉన్న భూమిని ఆన్ లైన్ లోతొలగించి దళిత కుటుంబాలకు పట్టా మంజూరు చేయాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. కుమారి స్వామి భార్యపై ఉన్న భూమిని ఆన్లైన్ లో తొలగించకపోతే జంతలూరు గ్రామ ఎస్సీలు దళిత గిరిజన ప్రజాసంఘాలు కలిసి తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# ఢిల్లీలో ఉత్తమ సర్పంచ్ అవార్డు పురస్కరించుకొని వచ్చిన వి. భాగ్యవతి హరినాథ్ లకు ఘన సన్మానం

## : చౌడేపల్లి మండల వైసీపీ పార్టీ



**పుంగనూరు ప్రతినిధి 20 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** దేశ రాజధాని న్యూఢిల్లీ ఎర్రకోటలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని, ఉత్తమ సర్పంచి అవార్డు పొందిన చౌడేపల్లి మండలం గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వి. భాగ్యలత హరినాథ కు చౌడేపల్లి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులతో ఘన సన్మానం లభించింది. నాయకులు మాట్లాడుతూ వీరి సేవలను గుర్తించి వీరికి ఉత్తమ అవార్డు రావడం మన మండలానికి ఆదర్శవంతమని, వీరు వైఎస్ఆర్సిపిలో ఉన్నందుకు చాలా సంతోషపడుతున్నామని మండల నాయకులు వారిని కొనియాడారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం చాలా ఆనందంగా ఉందని, మేము చేస్తున్న ప్రతి కార్యక్రమానికి మా వెన్నంటే మేమున్నామని ధైర్యం చెప్పి నిలబడుతున్న మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి ఆశీస్సులతో, వారు చేసిన అభివృద్ధి పనుల్లో మేము కూడా భాగమైనందుకు మాకు ఇంత పెద్ద అవార్డు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, బాబు,శంకరప్ప,ఎస్. పవన్ కుమార్, మంజునాథ్, అల్తాఫ్ హుస్సేన్, షంషీర్, రెడ్డప్ప రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి. కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 20)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా , కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. కౌన్సిలింగ్ చేశారు. ఈ సంధర్బంగా కర్నూలు డిఎస్పీ అక్కడి ప్రజలతో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో రాత్రి , పగలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజల పై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు పిల్లలు అలవాటు పడితే వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కేసుల్లో ఇరుక్కొని జీవితాలు జైలు పాలై నాశనం చేసుకుంటారన్నారు. ఎవరైనా గంజాయి, సారా వంటివి విక్రయాలు చేసినా , గొడవలు పడినా పోలీసులకు దృష్టి కి తీసుకురావాలన్నారు. అందరూ బుద్దీగా జీవించాలన్నారు.



ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడినా, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో కర్నూలు పట్టణ సిఐలు విక్రమసింహా, శ్రీధర్, శేషయ్య, పార్థసారథి, మహేశ్వరరెడ్డి, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్ ప్రమాణస్వీకారం కార్యక్రమం.

**గుత్తి ఆగస్టు 20 రిపబ్లిక్ న్యూస్** అనంతపురం జిల్లా గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బుధవారం జక్కలచెరువు సూర్య ప్రతాప్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి, పామిడి ఇంచార్జ్ ఈశ్వర్,గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు, జనసేన గుంతకల్ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్ మరియు డైరెక్టరలతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా గుత్తి చెరువు కట్టవద్ద నుంచి రైతులు ట్రాక్టర్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సర్కిల్ వద్ద ఆసుపత్రి కమిటీ సభ్యులు ఎర్రగుడి రమేష్ ఆధ్వర్యంలో భారీ యాపిల్ గజమాలతో సత్కరించారు. అనంతరం గాంధీ సర్కిల్ నుంచి ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్ మరియు డైరెక్టర్లను రైతులు మరియు కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు సూర్య ప్రతాప్, వైస్ చైర్మన్ పామిడి కొట్టం మాలిక్ బాషా, పట్టణ, మండల అధ్యక్షులు ఎం.కె చౌదరి, బద్రివలి, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, రమేష్,కార్యదర్శులు మారుతీ ప్రసాద్, సాంబ శివ,నాయకులు జక్కల చెరువు గోవింద్,లాయర్ సోము, బిజెపి నాయకురాలు కందుల హేమ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,క్రిష్ణాబాయి , సుబ్బలక్ష్మి సరస్వతి ,నాగ వీరమ్మ ,భారతి లక్ష్మీ ,కవిత ,ఓబయ్య ,వెంకటేష్ నాగేశ్వరరావు, హరికృష్ణ ,మిద్దెఓబులేసు, రంగారెడ్డి,నంద్యాల శివ శంకర్ యాదవ్ మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు సిబ్బంది,గుత్తి మరియు పామిడి, టీడీపీ బిజెపి నాయకులు,జనసేన నాయకులు పాల్గొన్నారు.




# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** మంగళగిరి వద్ద రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, ఐదు ప్రాంతాల్లో ఆర్ టి ఐ హెచ్ స్పోక్ లను వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగింది.

అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఆర్ టి ఐ హెచ్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ ఆర్ టి ఐ హెచ్ కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం అన్నారు. చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్పూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. వినూత్నమైన కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని,ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, ఏ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాలు వింటే తలరాతలే మారుతాయి

## తాజా మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి

## ఘనంగా గీతా పారాయణా కార్యక్రమం





**తాండూరు ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)**గీత శ్లోకాలు వింటే మన తలరాత మారుతుందని తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం సాయి పూర్ లో నీ తాజా మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి ఇంట్లో గీత సంస్థాన్ ఆధ్వర్యంలో గీతా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ గీతా పారాయణం లో భగవద్గీత యొక్క ప్రాముఖ్యత ప్రవచనాలు శ్లోకాలను ఆధ్యాత్మికంగా భజన కీర్తనలతో పాడారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి మాట్లాడుతూ తమ ఇంట్లో గీతాపారాయణం నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. భగవద్గీతలో ఉన్న శ్లోకాలను వింటే మన తలరాతలే మారుతాయని భగవద్గీత శ్లోకాల ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో గీత సస్థాన్ ప్రతినిధులు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# భూ వివాదం ఘర్షణలో ముగ్గురిపై కేసు నమోదు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ )ఆగస్టు 20** ఎస్సై కేసు నమోదు చేసిన వివరాల మేరకు రామసముద్రం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి,భాస్కర్ రెడ్డికి మధ్య వారి పెద్దల కాలంలో జరిగిన అమ్మకం,కొనుగోలు గురించి విభేదాలు ఉన్నాయి. దీంతో అమర్నాథ్ రెడ్డి పై భాస్కర్ రెడ్డి మరో ఇద్దరు దాడి చేయగా అమర్నాథ్ రెడ్డి భుజానికి బలమైన గాయమైంది. అమర్నాథ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు పనిచేయాలి..

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

## ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 20)** రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా క్షేత్ర స్థాయిలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, క్రిష్ణ, ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు.





ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు.

# వినాయక మండపాలు ఏర్పాటు చేయుటకు అనుమతి తప్పనిసరి

**రామసముద్రం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 20** రామసముద్రం మండల పరిధిలోని గ్రామాలలో వినాయక విగ్రహాల మండపాలు ఏర్పాటు చేయుటకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని ఎస్సై డి. రమేష్ బాబు తెలిపారు. ఇందుకోసం నిర్వాహకులు దరఖాస్తు ఫారం లో వివరంగా మండపాలు ఏర్పాటు రోజు, నిమజ్జనం,విగ్రహం ఎత్తు, సమయం,ప్రదేశం,విగ్రహం నందు ఆ రాత్రిపూట బస చేయు వివరములు అన్ని క్షుణ్ణంగా రాసి పోలీస్ స్టేషన్ లో సమర్పించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్త తీసుకోవాలని విద్యుత్, అగ్నిమాపక శాఖలో అనుమతులు తీసుకోవాలని హెచ్చరించారు. ఉత్సవ కమిటీలో భాగంగా నిర్వాహకులు మద్యపానం నిషేధం ఎటువంటి గందరగోళం,గొడవలు జరగకుండా చూడాలన్నారు. అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## ఐక్య విద్యార్థి సంఘాలు (టీవీయువి, ఎన్ఎస్ఎఫ్) నాయకులు



**మంచిర్యాల ఆగస్టు 20. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** ఐక్య విద్యార్థి సంఘాలు టీవీయువి, ఎన్ఎస్ఎఫ్, నాయకులు చెన్నూరు మండల కేంద్రంలో పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరుతూ.. విద్యార్థులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ (ఫీజు రీయింబర్సమెంట్) గత మూడు సంవత్సరాలుగా సుమారు 7వేల కోట్ల నిధుల బకాయిలు ఉన్నాయని, పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడంతో వివిధ రకాలైన కోర్సులు చదువుతున్న విద్యార్థులు తమ ఉన్నత చదువులు కొనసాగించలేక పోతున్నారని అన్నారు. కొంతమంది విద్యార్థులు తమ కోర్సును పూర్తిచేసుకుని సర్టిఫికెట్స్ కోసం కళాశాలలకు వెళితే పలు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజు చెల్లించనిదే, సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెప్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ ల విడుదల విషయంలో మీన మేషాలు లెక్కించడం, కాకమ్మ కథలు చెప్పడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, విద్యార్థులు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, (ఫీజు రీయింబర్స్మెంట్ల) ను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో విద్యార్థి సంఘాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని వారు తెలిపారు.

# పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## పోలీస్ కానిస్టేబుల్, హెూం గార్డ్ లపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### మెట్పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, ఎస్సై చిరంజీవి



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోట్ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ గంగాధర్, హెూం గార్డ్ జాహీద్ లపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు మెట్పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని తాళ్ల చెరువు ప్రాంతంలో మంగళవారం రోజున రాత్రి 10 గంటల సమయంలో కొందరు మత్తులో తూలుతూ అసభ్యకరంగా కేకలు వేస్తూ చాలా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని "100" డయల్ కాల్ రాగా, విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, హెూం గార్డ్ జాహీద్ లు ఆ ప్రాంతానికి చేరుకొని మద్యం మత్తులో యువకులను అక్కడి నుండి వెళ్లాలని, న్యూసెన్సు చేయొద్దని సూచించారు. అక్కడ మద్యం సేవిస్తున్న మహమ్మద్ యాసిన్ %ం/శీ% మొయినుద్దీన్ కోరుట్ల పట్టణం అనే వ్యక్తి విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, హెూం గార్డ్ జాహీద్ లపై దాడి చేసి గాయపరిచచాడు. కానిస్టేబుల్ గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి మహమ్మద్ యాసిన్ పై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి, బుధవారం అతనిని అరెస్ట్ చేసి, కోరుట్ల జుడిసియాల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, అతనికి 14 జుడిసియాల్ రిమాండ్ విధించారు. మహమ్మద్ యాసిన్ పై గతంలో రెండు హత్య ప్రయత్నం కేసులు ఉన్నాయని, అతని పై రౌడి షీట్ తెరవడం జరుగుతుందని డీఎస్పీ అడ్లూరి రాములు హెచ్చరించారు. కోరుట్ల ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ ఎవరైనా విధి నిర్వహణలో ఉన్న పోలిస్ సిబ్బంది విధులకు ఆటంకపరిచి, దాడులు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై రౌడి షీట్ కుడా తెరుస్తామని హెచ్చరించారు.

# జగిత్యాల జిల్లాలో కుక్కల బెడద ను అరికట్టాలి

## - ఎన్జీవోస్ సంస్థ జాతీయ అధ్యక్షులు గంగారం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఎన్జీవోస్ సంస్థ జాతీయ అధ్యక్షుడు గంగారాం పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు మెట్ పల్లి, ధర్మపురి పట్టణాల్లో, ఎండపల్లి మండలంలోని అంబారిపేటలో పలువురిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో, ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లావ్యాప్తంగా కుక్కల బెడద నుంచి రక్షించాలని గంగారాం కోరారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించడానికి జిల్లాలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు రాగా, సాక్షాత్తు జిల్లా కలెక్టరేట్ లో కుక్కలు సంచరించడంతో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకుని జిల్లా వ్యాప్తంగా కుక్కలను జిల్లా కేంద్రంలోని టి ఆర్ నగర్ లో గల కుక్కల కేర్ సెంటర్ కు తరలించాలని కోరారు.

# వెల్గటూర్ బ్రిడ్జి వద్ద రోడ్డును పరిశీలించిన అధికారులు





వానకు ఇళ్లలోకి చొరబడిన నీరు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని రాజక్కపల్లి గ్రామ సమీప పెద్దవాగు బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతల మయమై, ఎండొస్తే దుమ్ము, వానొస్తే జలాశయం లా మారి ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కరీంనగర్ నుండి లక్సెట్టిపేట మీదుగా మంచిర్యాల వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఈ బ్రిడ్జి వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ గత పది రోజుల క్రితం పత్రికా ముఖంగా అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖ ఏఈ భరద్వాజ్, సాగునీటి పారుదల శాఖ ఏఈ వెంకట్ లను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించగా, బుధవారం రోడ్డు దుస్థితిని పరిశీలించిన అధికారులు రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ఉపకేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలిస్తేనే, రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అంచనా వేశారు. విద్యుత్తు ఉపకేంద్రాన్ని మరో ప్రాంతంలో నిర్మాణం చేపట్టేందుకు గత ప్రభుత్వం ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరు చేయగా, పనులు చేపట్టడానికి విద్యుత్ అధికారులు మీన మేషాలు లెక్కించడం గమనార్హం. కాగా రోడ్డు పరిశీలనకు వచ్చిన అధికారులు తాత్కాలికంగా జెసిబి సహాయంతో రోడ్డును, పక్కన గల డ్రైనేజీని చదును చేసి చేతులు దులుపుకున్నారని పత్తిపాక వెంకటేష్ తో పాటు రాజక్క పల్లి గ్రామస్తులు ఆరోపించారు. ఈ రోడ్డు ఇలా చెల్లాచెదురై, రవాణాకు ఇబ్బందిగా మారడానికి కావడానికి మెగా కంపెనీయే కారణమని వాపోయారు. ఇప్పటికైనా ఈ రోడ్డు దుస్థితిపై ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి శాశ్వత రోడ్డుకు పరిష్కారం చూపే విధంగా మెగా కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించి, పనులు జరిగేలా చూడాలని వెల్గటూర్, రాజక్క పల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

**కందుకూరు ఎంఐజీ లేఔట్ లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్**

**రూ.40 కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీతమ్మ**

**పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు**



**అనంతపురం హౌసింగ్, ఆగస్టు 20,(రిపబ్లిక్ న్యూస్):** రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు – రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9 వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8 వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ... ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.



**పండమేరు వాగుకు కొత్త హంగులు**

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్, స్ప్రింక్లర్లు, బోర్, మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018–19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక విహారయాత్ర స్థలంగా మారుతుందన్నారు.

## బహుజన సేన చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గా

# శ్రీ బాలయ్య పార్థసారథి.

### - రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు



**కుప్పం ప్రతినిధి,20 ఆగస్ట్, రిపబ్లిక్ న్యూస్.** బహుజనసేన రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా నియోజకవర్గ మండల ఎన్నికల్లో భాగంగా చిత్తూరు కు చెందిన శ్రీ బాలయ్య పార్థసారథి గారిని, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సేన అధ్యక్షులుగా నేను ఉత్తర్వులు జారీ చేయిస్తున్నాను.శ్రీ బాలయ్య పార్టసారథి గారు గత 15 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీల కోసం జిల్లా స్థాయిలో పనిచేస్తూ, అనేక కార్యక్రమాలు నిర్వహించారు. బహుజనసేన లో బుద్ధ, పూలె, అంబేద్కర్ ల మార్గాన్నించుకొని బౌద్ధ ధర్మ వ్యాప్తికి తన వంతు కృషి చేస్తాను, బహుజన సేన లో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప,చిత్తూరు జిల్లాఅధ్యక్షులు బుర్ర సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి %బూవీ% శివకుమార్ లకు, మరియు రాష్ట్ర, %ఉ% జిల్లా కమిటీలకు ప్రతేక జై భీమ్లా తెలియ చేసుజేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మెట్ పల్లి:- ఆగస్టు 20, రిపబ్లిక్ న్యూస్:-** ఈ రోజు మెట్ పల్లి పట్టణం లో డిపో వద్దగల భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ. రాజీవ్ గాంధీ విగ్రహానికి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గారు మరియు కొమిరెడ్డి విజయ్ ఆజాద్. ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ దూరదృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశ ప్రజల హృదయాల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ఈ సందర్భంగా కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గారు మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికిన శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు విజినారి నాయకుడు రాజీవ్ గాంధీ ని పేర్కొన్నారు యువతను రాజకీయాలలో ప్రోత్సహించాలన్న లక్ష్యంతో 18 వీళ్ళకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారికి దక్కుతుందని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ పొట్ట రాజేశ్వర్ పూదరి నర్సాగౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ రాజా రాజారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ పల్లికొండ శేఖర్ గౌడ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ పల్లికొండ ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ సురేష్ బుర్ర మహేందర్ ముఖిమ్ జాకీర్ ప్రసాద్ బొడ్డు ఆనంద్ షకీల్ ఎల్లేష్ మనీ బన్నీ ఈశ్వర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష కమ్యూనిటీ అధికారి ఆకస్మిక తనిఖీ



**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 20** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలో జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ మధుసూదన్ నాయుడు మోడల్ ప్రైమరీ పాఠశాల చౌడేపల్లి ను మరియు డి రాజులూరు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శిండం జరిగింది సందర్శనలో భాగంగా పిల్లల యొక్క అభ్యసన సామర్థ్యాలను ఫార్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్ష పేపర్స్ బుక్లెట్స్ కూడా పరిశీలించడం జరిగింది అదేవిధంగా చౌడేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో డ్రాఫ్ట్ బాక్స్ స్కూల్ సేఫ్టీ ఆడిటింగ్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ వివరాలను పరిశీలించడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీలో మండల విద్యాశాఖ అధికారిణి తిరుమలమ్మ, వసంత, నరేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డిని సన్మానించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని వాసవి గార్డెన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పీసు రాజేందర్ రెడ్డిని రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబులు సన్మానించారు. ఈ సందర్భంగా పీసు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రియతమ నాయకుడు ధర్మపురి అరవింద్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ధర్మపురి అరవింద్ అన్న ఆశయ సాధనలో మనమంతా కృషి చేయాలని తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో జగిత్యాల జిల్లా కాశయమయానికి నా వంతుగా పని చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్, నూతనంగా ఎన్నికైన జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

## ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్

**నంద్యాల, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎస్సీ ఎస్టీ ల గ్రామాల వివరాలు సేకరించి అక్కడ జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు.జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా చూడాలన్నారు. జిల్లాలోనిపోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఎస్పీలు, డివిఎంసి సభ్యులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఏపీఎస్పిసిఎల్ సోలార్ కు కేటాయించిన భూములను పరిశీలించిన జేసి విష్ణు చరణ్

**గడివేముల, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్):** గడివేముల మండలం గని గ్రామం నందు గతములో సర్వే నెం. 748%ూ%లో 599.60 ఎకరాల భూమి ఏపీ ఎస్పీసీఎల్ సోలార్ వారికి కేటాయించడం జరిగింది. ఈ భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటాయించిన భూముల మ్యాపులను, వాటి సరిహద్దులను పరిశీలించారు. సోలార్ కు కేటాయించిన భూమికి సంబంధించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వి. ఆర్.ఓ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 20,(రిపబ్లిక్ న్యూస్):** జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కంబదూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందుబాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంతలోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, డిఇ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో నన్నారి ప్లాంట్ని ప్రారంభం

## స్వయం సమృద్ధి తోనే అభివృద్ధి సాధ్యం- మంత్రి



**ఆత్మకూరు టౌన్ ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్):** బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో నన్నారి జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్ ని స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ స్వయం సమృద్ధి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు గిరిజనుల సహకారంతో అడవులలో దొరికే నన్నారి వేర్లతో తయారు చేసే పానీయాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన బస్సులు..

# విద్యార్థుల అవస్థలు

- మార్గమధ్యలో ఆగిపోతున్న విద్యార్థి బస్సులు
- విద్యార్థులు తోస్తున్న ముందుకు కదలని వైనం
- ప్రతి పది రోజులకు ఒకసారివిద్యార్థులకు తప్పని తిప్పలు
- ఒకే బస్సులో 200 మందికి పైగా విద్యార్థుల ప్రయాణం ?
- బస్సులో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు చూసి నివ్వెర పోయిన అధికారులు
- కానీ అదనపు బస్సు ఏర్పాటుకు చర్యలు శూన్యం
- ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపట్టాలని తల్లిదండ్రుల డిమాండ్



బస్సును తోస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



బండి ఆత్మకూరు బస్టాండ్ లో వేచివున్న విద్యార్థులు




మొరాయించిన విద్యార్థి బస్సు

**బండి ఆత్మకూరు, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):-** మోడల్ స్కూల్ విద్యార్థులకు రాకపోకల సమయంలో అవస్థలు తప్పడం లేదు. ఆర్టీసీ యాజమాన్యం కాలం చెల్లిన బస్సులను విద్యార్థి బస్సులుగా కేటాయించడంతో అవి తరచూ ఏదో ఒకచోట ఇంజన్ల లోపం లేదా ఇతర సాంకేతిక సమస్యల కారణంగా మార్గమధ్యలో నిలిచిపోతున్నాయి. విద్యార్థులు గమ్యం చేరకుండానే అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వివరాల్లోకి వెళ్తే బండి ఆత్మకూరులోని మోడల్ స్కూల్ కు నంద్యాల ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను విద్యార్థుల కోసం కేటాయించారు. ఈ బస్సులు చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను ఉదయం పాఠశాలకు తీసుకువచ్చి మళ్ళీ సాయంత్రం వారి గ్రామాలకు చేర్చాల్సి ఉంది. అయితే విద్యార్థులకు సరిపడా బస్సులు కేటాయించకపోవడం ఒక ప్రధాన సమస్య అయితే.. కేటాయించిన బస్సుల్లో కూడా కాలం చెల్లిన బస్సులు కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కేటాయించిన రెండు బస్సులు పాత బస్సులు కావడంతో బ్రేకులు సరిగా పనిచేయకపోవడం, ఇంజన్లో లోపం లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో విద్యార్థులు మార్గమధ్యలోనే నిలిచిపోవాల్సి వస్తుంది. గత నెల రోజుల వ్యవధిలోనే విద్యార్థి బస్సులు సుమారు మూడుసార్లు మార్గమధ్యలోనే నిలిచిపోయాయి. తాజాగా బుధవారం స్థానిక మోడల్ స్కూల్ వద్ద బస్సు ముందుకు కదలకుండా మొరాయించడంతో అక్కడున్న విద్యార్థులు అందరూ కలిసి బస్సును ముందుకు తోశారు. కానీ బస్సు ముందుకు కదలకపోవడంతో మరి కొంతమంది విద్యార్థినీ,విద్యార్థులు స్థానిక బస్టాండ్ లోనే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి ఘటనలు ప్రతి 10 రోజులకు ఒకసారి మండలంలో ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గత 15 రోజుల క్రితం ఈర్ణపాడు, సింగవరం గ్రామాల మధ్య బస్సు ఆగిపోవడంతో విద్యార్థిని,విద్యార్థులు సంకలో బుక్కులు వేసుకొని ఈర్నపాడు నుంచి సింగవరం వరకు పరుగులు పెట్టాల్సి వచ్చింది. అంతేకాకుండా మరో 10 రోజుల క్రితం బస్సు పంచర్ కావడంతో రాత్రి 8 గంటలైన విద్యార్థులు ఇళ్లకు చేరుకోకపోవడంతో వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నప్పటికీ అధికారుల్లో మాత్రం ఏ మాత్రం చలనం కనిపించడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం విద్యార్థి బస్సుల పట్ల ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే మునుముందు ఏలాంటి ప్రమాదాలు చూడాల్సి వస్తుందోనని తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా ఇదే విద్యార్థి బస్సులను ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇటీవల తనిఖీ చేశారు. అయితే బస్సులో సుమారు 250 మందికి పైగా విద్యార్థులు ప్రయాణించడం, వారు పడుతున్న అవస్థలు చూసి వారే నివ్వెర పోయారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అదనపు బస్సులు ఏర్పాటు చేయించడంతో పాటు కాలం చెల్లిన బస్సులో స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా రవీంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుక







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని ఎం వై ఆర్ కళ్యాణమండపంలో బుధవారం రాఘవేంద్ర ఫార్మసీ ఇన్స్టిట్యూట్ అధినేత రవీందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఏ డి సి సి బ్యాంక్ జిల్లా అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ మెంబర్ కాటప్ప గారి రామలింగారెడ్డి, అనంతపురం జిల్లా కోర్ట్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ మాజీ కోశాధికారి (న్యాయవాది) నీలం ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందీశ్వర స్వామికి ప్రదోష కాల విశేషాభిషేకం

## - సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు

## - నందీశ్వర అభిషేకాన్ని తిలకించిన వేలాది భక్తులు



**మహానంది, ఆగస్టు 20,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వర స్వామి వారికి శ్రావణ బహుళ త్రయోదశి, మహాప్రదోషం(నందిప్రదోషం) సందర్భంగా పురస్కరించుకొని బుధవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు , అర్చకులు, ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు జరిపారు. అనంతరం నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, వేదపండితులు హనుమంత శర్మ, అర్చకులు రఘు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా స్థానంలో నానో యూరియా ద్వారా మంచి ఫలితాలు




**మహానంది, ఆగస్టు 20, (రిపబ్లిక్ న్యూస్):** సాధారణ యూరియాకు బదులు రైతులు నానో యూరియా వాడాలని ఏఓ నాగేశ్వర రెడ్డి అన్నారు. మహానంది మండలం గోపవరంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. నానో యూరియా ద్వారా పంటకు 80% నత్రజని అందుతుందన్నారు. దీనిని పంటపై నేరుగా పిచికారీ చేస్తాం కాబట్టి పంట అన్ని భాగాలకు ఇది సులభంగా చేరుతుందని చెప్పారు. పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఖర్చులు సైతం తగ్గుతాయన్నారు. రైతులు వారు సాగు చేసే పంటల నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండల కమిటీ

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై, ఆగస్టు 25 ఛలో కలెక్టరేట్ లను జయప్రదం చేయండి ఎస్ఎఫ్ఐ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు20 (రిపబ్లిక్ న్యూస్)** పెండింగ్ లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా, ఆగస్టు25న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని స్థానిక %ఖఎ=% కళాశాలలో పోస్టర్ ఆవిష్కరిస్తు న్న ఎస్ఎఫ్ఐ నాయకులు



ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపినాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవన నిధులు రూ.6,400కోట్ల రూపాయిలు పెండింగ్ లో ఉంచిందని దీని వలన చదువులు పూర్తిచేసిన విద్యార్థులు సర్టిఫికేట్ల కోసం పడరాని పాట్లు పడుతున్నా రన్నారు.పలు యూనివర్శిటీ లలో సెమిస్టర్ పరీక్షలు జరుగు తున్న నేపథ్యంలో ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని యాజామాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నా రని తెలిపారు. నూతన ప్రభుత్వం బకాయిల విడుదల విషయంలో జాప్యం చేస్తుందని కల్లబొల్లి మాటాలు చెప్తుందని వాపోయారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల హామీలో భాగంగా తల్లికివంద నం పథకం ఇచ్చారన్నారు. పథకం ఈ విద్యాసంవత్సరం అమలు చేస్తారో లేదో అన్న గందరగోళం నెలకొన్నదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అమలుపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జీఓ నెం:77 వలన పీజీ చదువు లకు విద్యార్థులు దూరం అవుతున్నారని వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామని యువగళం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారన్నారు.కానీ జిఓ రద్దు గురించి పలుమార్లు అడిగిన వాటి ఊసేలేదన్నారు. ఎంతో అర్భాటంగా తీసుకొచ్చిన డిగ్రీ హానర్స్ విధానం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విద్యార్థికి కోర్సు ఎంపిక చేసే హక్కును కాలరాసిందని అన్నారు.వెంటనే విధానంను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,హాస్టళ్ళ పరిస్థితి రోజురోజుకి దిగజారిపో తుందని, సొంత భవనాలు లేకపోవడంతో చాలిచాలని వసతులతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. అన్నా క్యాంటీన్లకు ప్రభుత్వం రూ.96 కేటాయిస్తు న్నది. భావితరాలు చదువుకునే హాస్టళ్ళకు రోజుకి రూ.53 (కళాశాల), రూ.46 (పాఠశాల) ఇస్తుంది. ఇవి కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా రోజుకి మెస్‌బిల్లు రూ.100కి పెంచి నెలకు రూ.3,000 ఇవ్వాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా గత 10 సంవత్సరాలుగా యూనివర్శిటీలలో అధ్యా పకులు లేక వర్శిటీలు వెలవెల బోతున్నాయన్నారు. చివరికి కోర్సులు ఎత్తివేస్తున్నారని 3,220 అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి వరకూ వాటి ఊసేలేదని అన్నారు. ఈ అంశాలపైన పలుమార్లు అధికారులకు వినతులు అందించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పట్టామన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కిషోర్, మహేష్, మురళి, మనోజ్ కుమార్, నరసింహా, రాంబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వేగవంతమైన రుణాల బట్వాడా చేయాలి కృష్ణా డీసీసీబీ సమీక్ష సమావేశంలో మాజీమంత్రి కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు20 (రిపబ్లిక్ న్యూస్)** ఈ రోజు నందిగామ %ఖణజజ% కార్యాలయంలో, నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని ఏడు బ్రాంచ్‌ల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్ల సమీక్ష సమావేశం బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా మంజూరు చేస్తున్న అన్ని రకాల రుణాలు ఎటువంటి జాప్యం లేకుండా రైతులకు సత్వరంగా అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రుణాల మంజూరులో ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే ముందంజలో ఉన్నప్పటికీ, మరింత వేగవంతమైన సేవలు అందించి రైతులకు ఉపయోగ కరంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే, వ్యవసాయేతర రుణాలు (గృహ నిర్మాణ రుణాలు, గృహ తనఖా రుణాలు, ఉన్నత విద్యా రుణాలు, ఇతర రుణాలు) కూడా మన బ్యాంకు ద్వారా అందుబాటులో ఉన్నందున, వాటి గురించి సరైన ప్రచారం చేసి వ్యాపార విస్తరణకు కృషి చేయాలని సిబ్బందిని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకుకు వచ్చిన రైతులు, వినియోగదారులతో మాట్లాడుతూ బ్యాంకు సేవలపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.సమావేశంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్యామ్ మనోహర్, జీఎం రంగబాబు, డీజీఎం శ్రీనివాసులు, ఏజీఎం శ్రీదేవితో పాటు బ్రాంచ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, సేల్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి. పి రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వంగా కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ ఆగస్టు, 20:ఆగస్టు20 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్రంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉపరాష్ట్రపతి అభ్యర్థి చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ను బుధవారం న్యూఢిల్లీలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్ గా సేవలందిస్తున్న సి. పి రాధాకృష్ణన్ అంతకుముందు ఝార?ండ్ గవర్నర్ గా, తెలంగాణకు ఇన్చార్జ్ గవర్నర్ గా, పుదుచ్చేరి రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ పనిచేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాధికుడు, సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న సి. పి రాధాకృష్ణన్ ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని, ఆయన అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ కు జనసేన పార్టీ మద్దతు తెలుపుతుందని, రాధాకృష్ణన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తం గా ఘనంగా జరుపుకున్న బ్రాహ్మణులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** 2014 వస్తున్న మీకోసం పాద యాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నేతలు వేమూరి ఆనంద్ సూర్య నేతృత్వంలో అనేకమంది బ్రాహ్మణులు వారికి మద్దతుగా ఉన్న సమయంలో రేపు రాబోయే మన ప్రభుత్వంలో మీకు ఏమి కావాలి అని అడిగితే ఆనంద్ సూర్య పేద బ్రాహ్మణ సంక్షేమం కొరకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయమని కోరగా, దానికి అంగీకరించిన చంద్రబాబు నాయుడు అనంతరం వారి మానస పుత్రికగా ఆనంద్ సూర్య వ్యవస్థాపక అధ్యక్షుడిగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఆగస్టు 20వ తేదీన బ్రాహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి బడ్జెట్ను కేటాయించడం జరిగింది. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా వేమూరి ఆనంద్ సూర్య చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి పేద బ్రాహ్మణ కుటుంబానికి సంక్షేమం అందేలాగా కృషి చేశారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 20 తేదీన బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతున్నది. జగన్ ప్రభుత్వంలో కార్పొరేషన్ నిర్వీర్యం అయిపోయినది, 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కార్పొరేషన్ ను పునరుద్ధరిస్తామని అలాగే యువగళం పాదయాత్రలో యువ నాయకులు విద్య ఐటి శాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు బ్రాహ్మణులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం, బ్రాహ్మణ కార్పొరేషన్ కు సంక్షేమ దినోత్స వానికి ముందే చైర్మన్ ను ఏర్పాటు చేసి మరల బ్రాహ్మణ పక్షపాతి బ్రాహ్మణ హితైషి అని నిరూపించుకున్నారు. సంక్షేమ దినోత్సవం రోజు అయిన ఈరోజును, అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య జన్మదినాన్ని పురస్కరించుకొని విశాఖపట్నం, ఒంగోలు, తెనాలి, గుంటూరు, నందిగామ తదితర ప్రాంతాలు రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులు పలు దేవాలయా ల్లో విశేష పూజలు నిర్వహించారు. అలాగే రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కేంద్ర కార్యాలయం విజయవాడ, సత్యనారాయణపురం బ్రహ్మయ్య పంతులు వీధిలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి కృతజ్ఞతలుగా పాలాభిషేకం నిర్వహించి జయ జయ హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వారణాశి దుర్గా సారథి, బి వి ఎస్ శర్మ, బి వి రమణమూర్తి, అందుకురి శ్రీమన్నారాయణ, ప్రకాష్ నందిరాజు, కాశీనాధుని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన ఇంజనీరింగ్ సెక్రటరీల సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు20 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ పురపాలక సంఘ కార్యాలయ ము నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన ఇంజనీరింగ్ సెక్రటరీల సమావేశం నిర్వహిం చడం అయినది. ఈ కార్యక్రమం లో భాగంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రధానమైన మంచినీటి సమస్యను, వీధిలైట్ల నిర్వహణను, ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని ఇంజనీరింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త పారవేసిన వారిపై కఠిన చర్యలు....

## మున్సిపల్ కమిషనర్

### ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే సహించేది లేదు ఎస్సై కిరణ్ కుమార్.







**మెట్టుపల్లి :- ఆగస్టు 20, రిపబ్లిక్ న్యూస్.** మెట్పల్లి పురపాలక సంఘం కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో పట్టణంలోని రెస్టారెంట్ యజమాని రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్త వేయడంతో జరిమానా విధించడం జరిగింది రోడ్లపైన వాహనాలు నిలపడం మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించని దుకాణదారులకు అరటిపండ్ల దుకాణదారులకు,మక్కెన్లు అమ్మేవారికి ఫుట్ పాత్లపై దుకాణాలు పెట్టి పట్టణానికి వచ్చి పోయే ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో కలిసి అవగాహన కల్పించడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ షాప్ యజమానులు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త పారవేస్తే జరిమానా విధించబడునని తెలిపినారు రెస్టారెంట్ యజమాని ఈరోజు షాపు ముందర రోడ్డుపై చెత్త పోసినందున అతనికి 2000 జరిమానా విధించడం జరిగిందని తెలిపినారు ఫుట్ పాత్లను ఆక్రమించుకొని అరటి పండ్ల దుకాణదారులకు మక్కెన్లు అమ్మేవారు రోడ్లపై దుకాణాలు పెట్టి రాకపోకలకు ఇబ్బంది చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపినారు కొన్ని షాపులు రోడ్లపై వచ్చినందున షాపులను వెనుకకు జరపడం జరిగిందని తెలిపినారు ఆటో యజమానులు ఆటో రోడ్లపై పెట్టకుండా వెనుకకు జరిపి పెట్టుకోవాలని అవగాహన చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం, రైతన్నల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 20 (రిపబ్లిక్ న్యూస్)** రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నందిగామలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులు, రైతు నేతలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుంది. పట్టెడన్నం పెట్టే రైతన్న శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతుల సంక్షేమం కోసం ఆధునిక, సేంద్రియ వ్యవసాయ విధానాల ను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది,” అని అన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చి, వారి ఉత్పాదకతను పెంచడం లో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.





జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, “ఈ విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలం లో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటాం. రైతుల కు సాంకేతిక సలహాలు, నీటి నేల పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా సమతుల వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం,” అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతులకు అనుకూల మైన విధానాలను అమలు చేస్తూ, సూక్ష్మసేద్యం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తోందని సౌమ్య వివరించారు. “మునుపటి ప్రభుత్వం రైతుల ను నిర్లక్ష్యం చేసింది. కానీ, కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేం దుకు నిరంతరం కృషి చేస్తోంది,” అని ఆమె పేర్కొన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువుల తో పాటు, సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందించ డం ద్వారా నందిగామ ప్రాంతం లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు, స్థానిక రైతులు, రైతు నేతలు, కూటమి నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, ఈ కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

# సత్యన్నారాయణపురంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు20 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక 27వ వార్డు సత్యనారాయణపురంలో ఈరోజు మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర తో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు, వారి ప్రధాన సమస్య లను అడిగి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీఇచ్చారు. చిన్నచిన్న మరమ్మత్తులు తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు బోరు కావాలని అడగడంతో వారం రోజుల్లో బోరు వేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.





ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



## నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**



నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో కలెక్టర్ పీ.ప్రావీణ్య బుధవారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. నియోజకవర్గంలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు నల్లవాగును, రహదారులను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల జరుగుతున్న ఇబ్బందులను అధికారులను తెలుసుకున్నారు.
నల్ల వాగు ప్రాజెక్టుకు వస్తున్న ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ఉన్నారు.నల్లవాగు ప్రాజెక్టు కెనాల్ పనులు పూర్తి చేయిస్తాంకలెక్టర్ నల్లవాగు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టును కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. ప్రాజెక్టు పరిధిలోని లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్ పనులు జరుగుతున్నాయని, వాటిని పూర్తి చేయిస్తామని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఇరిగేషన్ ఈఈ సుందర్ ఉన్నారు

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఈరోజు ఐటీ రంగంలో సంస్కారనకు అద్యుడు దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్ర పటానికిపూలమాల వేసి నివాళు లార్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు
ఈ కార్యక్రమం వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం ఇరాక్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు పటేల్ తమ్ముడు ఆకాష్ గారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు టిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి,కాశీనాథ్ పటేల్, విశ్వనాథ్ పటేల్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కల్హేర్ మండలము లోనీ ప్రతి గ్రామం లో గణేష్ మండపం నిర్వాహకులకు ముక్య గమనిక:-కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**




నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాల కోసం కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి, పోలీసులు కొన్ని నిబంధనలు విధించారు. ఇందులో భాగంగా కల్హేర్ మండలంలోని ఉన్న అన్ని గ్రామంలో ఉన్న గణపతి నవరాత్రుల ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ కింద ఇచ్చిన లింక్ policeportal.tspolice.gov.in/index.htm పర్మిషన్ కోసం అప్లై చేసుకుని అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ సూచనల మేరకు బందో బస్త్ నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. కావున అందరూ మండపం నిర్వాహకులు అప్లై చేసుకోవాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేలా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి బుధవారం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి, మాతా-శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీలకు ప్రసూతి కోసం అందుతున్న సేవలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్తో మాట్లాడారు. ఆమె వెంట ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్యాధికారి సంగారెడ్డి ఉన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఔట్పేషెంట్, ఇన్పేషెంట్ వార్డులు, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబ్, డయాలసిస్ సెంటర్, జనరేటర్ విభాగాలను సమీక్షించారు. ఉద్యోగుల హాజరు, మెడిసిన్ స్టాక్, భోజన నాణ్యతను పరిశీలించి, రోగుల నుంచి వైద్యసేవలపై ఆరా తీశారు.

## చెన్నూర్ లో ఎస్సీ బాలికల, బాలుర కళాశాల హాస్టల్స్ ఏర్పాటు చేయాలి

**- చెన్నూర్ మండల కేంద్రం లో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలి**

**- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి - ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జీపు యాత్ర నాయకులు డిమాండ్**

**చెన్నూర్, ఆగస్టు 20. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జీపు యాత్ర నిర్వహిస్తున్నాం తెలిపారు. అందులో భాగంగా మూడో రోజు చెన్నూర్ కి చేరుకున్న ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర, యాత్రకి రైతు సంఘం (ఐకాస్), కార్మిక సంఘం (సీఐటీయూ), మహిళా సంఘం (ఐద్వా)నాయకులు మద్దతు తెలియచేసారు. అనంతరం యాత్ర మండలంలోని ఏస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లో, స్కూల్, జూనియర్ కళాశాలలను సందర్శించిన, యాత్ర బృంద నాయకులు దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షాకార్యదర్శులు, మాట్లాడుతూ... చెన్నూరుల మండలంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ, గర్ల్స్ కళాశాల హాస్టల్ మాత్రం చెన్నూరులో లేదు చెన్నూర్ కి దగ్గర్లో భీమారం, కోటపల్లి, వేమనపల్లి, మండలాలు ఉన్నాయి, కానీ ఆ మండలాల విద్యార్థులు చెన్నూర్ కి వచ్చి చదువుకోవాలంటే సరైన రవాణా సౌకర్యం లేదు, దూరంగా ఉన్న గ్రామాల నుండి కళాశాలల సమయానికి రాలేనీ పరిస్థితి, చెన్నూరులో ఎస్సీ గర్ల్స్ అండ్ బాయ్స్ కాలేజ్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తే, ఈ ప్రాంతంలో




విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశాలు ఉంటాయి, అందుకే చెన్నూర్ లో హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. అలాగే విద్యార్థులు టెక్నికల్ విద్య చదువుకోవడానికి ఐటిఐ కళాశాల లేదు ఆ విద్యని చదువుకోవాలనుకుంటే, మంచిర్యాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసి, ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నికల్ విద్య అందజేయాలని కోరుతున్నాం. శిధిలవస్థలో ఉన్న ఎస్సీ స్కూల్ హాస్టల్ కి నూతన భవనాన్ని నిర్మించాలి, అద్దె భవనాల్లో నడుస్తున్న బీసీ స్కూల్ హాస్టల్, కళాశాల హాస్టల్ కి ప్రభుత్వ భవనాల నిర్మించాలి, అద్దె భవనాలు నడుస్తున్న గురుకులాలకు, పర్మినెంట్ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, జీపు యాత్ర సభ్యులు సాయి కిరణ్, ప్రతీక్, ప్రదీప్, హర్ష, రమేష్ విద్యార్థులు, జీబు జాతకు మద్దతుగా బోడెంకి చందు రైతు సంఘం జిల్లా కన్వీనర్, ఉమారాణి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి, ఎండి కరీంబి సిఐటియు నాయకురాలు, రాతిపల్లి నగేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, బోండ్ల సరిత యువజన సంఘం నాయకురాలు, రమాదేవి, విజయ, పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ నుండి నిజామబాద్ కి నూతన బస్సును ప్రారంభించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**
నారాయణాఖేడ్ నియోజకవర్గంనారాయణాఖేడ్ పట్టణంలోని బస్ స్టాండ్ లో నేడు నారాయణఖేడ్ నుండి నిజామబాద్ కి నూతన బస్సును ప్రారంభించిన నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణాఖేడ్ నుండి నిజామాబాద్ కు ఎక్కువగా ప్రజలు ప్రయాణిస్తుంటారు ఈ బస్సు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్లోళ్ల చంద్రశేకర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం,తహెర్ అలీ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు, పందరి రెడ్డి, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీ,సుబర్, శంకర్ ముదిరాజు,కిషన్ నాయక్,గోవింద్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ టిజి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను %TGIIC% చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం సహాయ నిధి అందజేయడంలో రాష్ట్రంలోనే ముందంజలో ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది

**- మత మార్పిడులపై హిందువులంతా అప్రమత్తంగా ఉండాలి**

**- వి.హెచ్.పి ఆల్ ఇండియా గో సేవా సహ ప్రముఖ్ కేశవ్ జీ**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**



మతమార్పిడిలపై హిందువులంతా అప్రమత్తంగా ఉండాలని, హైందవ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందూ పౌరునిపై ఉందని విశ్వహిందూ పరిషత్ ( విహెచ్ పి) అఖిలభారత గో సేవ సహ ప్రముఖ్ ఆకారపు కేశవ్ జీ పేర్కొన్నారు. హిందూ సమాజంలోని అనైక్యతను, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మతమార్పిడులకు ప్రోత్సహించే దుష్టశక్తులను తరిమికొట్టాలన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీత గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేశవ్ జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన మన దేశాన్ని వందల సంవత్సరాల పాటు విదేశీయులు పరిపాలించి హైందవ ధర్మాన్ని, సంస్కృతిని నిర్మూలించడం కోసం విశ్వ ప్రయత్నాలు చేశారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం విదేశీయులు మతమార్పిడులకు పాల్పడి మన దేశ అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలోనే ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘ్ చాలక్ గురూజీ గోల్వాల్కర్ సూచనతో విశ్వహిందూ పరిషత్ ని స్థాపించడం జరిగిందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం, మతం మార్పులను నిరోధించడం కోసం, హిందూ వాన బిందువులైన దేవాలయాలు, గోగుల సంరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ఎన్నో ఉద్యమాలను చేపట్టిందన్నారు. చారిత్రాత్మకమైన రామ జన్మభూమి ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తం చేసి అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిరాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అంట రాని తనాన్ని రూపుమాపి హిందూ సమాజాన్ని బలోపేతం చేయడం కోసం దేశవ్యాప్తంగా గిరిజన తండాలు, దళిత బస్తీలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు, భజన మండలిలు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలో హిందూ ధర్మాన్ని నిర్మూలించడం కోసం ఎన్నో శక్తులు పనిచేస్తున్నాయని వారి కుట్రలను హిందూ సమాజం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ బాలికలను లవ్ జిహాద్ పేరుతో మోసం చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పద్మాకర్, పట్టణ అధ్యక్షులు అరుణ్, తుకారాం, సంతోష్ మహేందర్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఉచితంగా సేవలు అందిస్తా

**ఆలిండియా 17,909 ర్యాంకు సాధించిన గుండేటి కృతిక**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 20 (రిపబ్లిక్ న్యూస్)** పేద మహిళలకు ఉచితంగా సేవలందిస్తానని కోరుట్ల పట్టణానికి చెందిన డాక్టర్ గుండేటి కృతిక తెలిపారు. బుధవారం రోజున వెలువడ్డ నీట్ పీజీ ఫలితాల్లో పట్టణానికి చెందిన డాక్టర్ లక్ష్మీనర్సయ్య, డాక్టర్ వనజ దంపతుల కుమార్తె గుండేటి కృతిక ఆలిండియా 17,909 ర్యాంకు సాధించింది. 2,45,000 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా, గుండేటి కృతిక 17,909 ర్యాంకు సాధించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆమెను అభినందించారు.

## అంగీర్గా గ్రామంలో పుట్టినరోజు వేడుకలో జిఎంఆర్ టీం సభ్యులు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలంలోని అంగీర్గా గ్రామానికి చెందిన గౌతం కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకలో జిఎంఆర్ టీం సభ్యులు అనుముల తుకారం పాల్గొన్నారు. చిన్నారినీ ఆశీర్వదిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆ ర్ఎస్ 8వ వార్డు తుకారం సిద్దు పవన్ గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## మార్వాడి గో బ్యాక్.. 22న నారాయణ ఖేడ్ బంద్' పిలుపునిచ్చిన జేఏసీ కన్వీనర్, న్యాయవాది అలిగే జీవన్

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**



మార్వాడి గో బ్యాక్ అంటూ ఈ నెల 22న నారాయణ ఖేడ్ బంద్ నిర్వహిస్తున్నట్లు నారాయణ ఖేడ్ జేఏసీ కన్వీనర్, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. బుధవారం నారాయణ ఖేడ్ మాట్లాడుతూ.. ఓయూ జేఏసీ పిలుపుమేరకు దుకాణా దారులు, వర్తక వ్యాపారాలు బంద్కు సహకరించాలని పిలుపునిచ్చారు. నారాయణ ఖేడ్ లో కూడా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తిత్వం కోసం ఈ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. స్వచ్ఛందంగా బంద్కు సహకరించాలన్నారు.

## మున్సిపల్ కార్మికుల మహాసభకు పిలుపు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభ ఈనెల 23న పటాన్ చెరులో జరగనుంది. ఈ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జిన్నారం మున్సిపల్లో 3 నెలలుగా వేతనాలు బకాయిలు ఉన్నాయని, తెల్లాపూర్లో 60 మంది కార్మికులకు రెయిన్ కోట్స్ లేవని ఆయన బుధవారం పటాన్ చెరులో తెలిపారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.